బచ్చన్నపేట ఠాణాను తనిఖీ చేసిన ఏఎస్పీ

ఠాణాలో పోలీసులతో ఏఎస్పీ చేతన్‌నితిన్

బచ్చన్నపేట, ఫిబ్రవరి 8 : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను శనివారం జనగామ ఏఎస్పీ పండరీ చేతన్‌నితిన్ సందర్శించారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌కు వచ్చే వారి పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. ఠాణబూూ ఆవరణలో పచ్చటి మొక్కలు పెంచాలని కోరారు. ఆయన వెంట ఎస్సై హమీద్, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

అధిక వడ్డీలతో పాన్‌బ్రోకర్ల దోపిడీ

- ఆభరణాలు తాకట్టు పెట్టుకుని మోసాలు
- పట్టించుకోని అధికారులు

పాలకుర్తిలోని రాజీవ్ చౌరస్తాలో పాన్ బ్రోకర్ జ్యూవెల్లర్ షాప్

పాలకుర్తి, ఫిబ్రవరి 8: సామాన్యుల అవసరాలను ఆసరాగా చేసుకున్న పాన్ బ్రోకర్లు బంగారు ఆభరణాలు తనఖా పెట్టుకుని అధిక వడ్డీలతో దోపిడీకి పాల్పడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రంతో పాటు గూడూరు, దేవరుప్పుల మండల కేంద్రంతో పాటు కోలుకొండ, కొడకండ్ల మండల కేంద్రంలో పాన్ బ్రోకర్ జ్యూవెల్లరీ షాపులు పెద్ద ఎత్తున పుట్టుకొచ్చాయి. పాలకుర్తిలో ఏకంగా ఎనిమిది పాన్ బ్రోకర్ షాపులు వెలిశాయి. వీటిని మర్వాడీలు ఏర్పాటు చేశారు. పాన్ బ్రోకర్ షాపు ఏర్పాటు చేయాలంటే నిబంధనలు కఠినతరంగా ఉంటాయి. రెవెన్యూ, గ్రామ పంచాయతీ అధికారులు మాత్రం మా ముళ్ల మత్తులో విచారించకుండానే యథేచ్ఛగా లైసెన్స్ ఇస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పాన్ బ్రోకర్ మర్వాడీ వ్యాపారులకు స్థానిక జ్యూవెల్లర్స్ షాపు వ్యాపారులకు మధ్య గొడవలు తారాస్థాయికి చేరి పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించిన ఘటనలు గతంలో అనేకం వెలుగు చూశాయి. పాలకుర్తిలోని విస్నూరు రోడ్డులో ఓ పాన్ బ్రోకర్ షాపు యజమాని మూడేళ్ల నుంచి పాత లైసెన్స్ సర్టిఫికేట్‌నే చూపుతూ షాపు నిర్వహిస్తున్నారని సమాచారం. అసలు పాన్ బ్రోకర్ వ్యాపారులు లైసెన్స్‌ను రెన్యూవల్ చేసుకుంటున్నారో లేదో తెలియని దుస్థితి నెలకొంది. రెవెన్యూ అధికారులు, లేదా పోలీసులు దీనిని పట్టించుకోవాల్సి ఉన్నా అటువైపు కన్నెత్తి చూడడం లేదని తెలిసింది. సామాన్యులతోపాటు వ్యవసాయదారుల అవసరాలను ఆసరా చేసుకున్న పాన్ బ్రోకర్లు తులాల కొద్ది బంగారం, వెండి ఆభరణాలను తాకట్టు పెట్టుకుని అప్పులు ఇస్తున్నారు. వీరు తీరా చెక్కెస్తే దిక్కెవరని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఒక వేళ పాన్ బ్రోకర్ షాపుల్లో దొంగలు పడి ఆభరణాలు చోరీ చేస్తే బాధ్యులు ఎవరని వాపోతున్నారు. గతంలో మహేందర్ అనే పేరుగల మార్వాడీ వ్యాపారి రాజీవ్ చౌరస్తాలో పాన్ బ్రోకర్ షాపు ఏర్పాటు చేశాడు. కొన్నేళ్ల తర్వాత తన షాపులో తానే చోరీ చేసుకుని దొంగలు పడ్డట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసును చేధించిన పోలీసులు షాపు యజమాని మహేందర్ నిందితుడని నిర్ధారించారు. బంగారం, వెండి తాకట్టు పెట్టిన చాలా మంది సామాన్యులు ఆభరణాలను నష్టపోయారు. ఇటీవల హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలతో పాటు పలు ప్రాంతాల్లో పాన్ బ్రోకర్లు బంగారు ఆభరణాలను కిలోల కొద్ది తాకట్టు పెట్టుకుని మోసం చేసి పరార్ అవుతున్న ఉదంతాలు వెలుగు చూస్తున్నాయి. బాధితుల ఫిర్యాదులతోనే పోలీసులు విచారణ జరుపుతున్నారు తప్ప మిగిలిన సమయాల్లో పర్యవేక్షించడం లేదని ఆరోపణలున్నాయి. పాన్ బ్రోకర్లకు ఆస్తు లు స్థానికంగా ఉండవు. అలాంటప్పుడు వీరికి లైసెన్స్ ఎలా ఇస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఒక వేళ ఇంటి యజమాని ఇంటి నంబర్‌పై అనుమతులు ఇస్తే పాన్ బ్రోకర్లు చెక్కెస్తే బాధ్యుడవుతారా అని ఓ రెవెన్యూ అధికారిని ప్రశ్నిస్తే సమాధానం లేదు. ఇటీవల రాష్ట్ర ప్ర భుత్వం అత్యధిక రైతులకు పంట సాయం ఇవ్వకపోవడంతో పంటల పెట్టుబడికి డబ్బులు లేక బం గారం, వెండి తాకట్టు పెట్టి పాన్ బ్రోకర్ల దగ్గర అప్పు లు తీసుకుంటున్నారు. వారి అవసరాలను ఆసరా చేసుకున్న వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారు. దీనిపై రెవెన్యూ, పోలీసు ఉన్నతాధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.


వెంకటమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ పోచంపల్లి

'ఆరూరి' ని పరామర్శించిన ఎమ్మెల్సీ పోచంపల్లి, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం, పెద్ది, తాటికొండ

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 8 : మండలంలోని ఉప్పుగల్లుకు చెందిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ తల్లి వెంకటమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల వరంగల్ ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, డాక్టర్ తాటికొండ రాజయ్య, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగుర్ల వెంకటేశ్వర్‌రావు, కే వాసుదేవ రెడ్డి, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి తదితరులు శనివారం ఉప్పుగల్లుకు చేరుకుని ఆరూరి రమేశ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకటమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అ నంతరం ఆరూరి రమేశ్ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మహేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు మారపాక రవి, నరేశ్‌గౌడ్, ధనుంజయ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కోఆర్డినేటర్‌తో ఎమ్మెల్సీ పోచంపల్లి ములాఖత్

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 8 : కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డితో శనివారం జనగామ సబ్ జైలులో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ములాఖత్ అయ్యారు. అనంతరం స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ పర్యటనకు వారు వెళ్లారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎర్రోళ్ల కుమార్ గౌడ్, చౌదరిపల్లి శేఖర్, గండి యాదగిరి, మల్లిగారి రాజు, కొర్ర రాజేందర్, లకావత్ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

11న కాశీ విశ్వనాథుడి ఆలయ ప్రతిష్ఠాపన

ఎమ్మెల్యే పల్లాకు ఆహ్వాన పత్రిక అందజేత

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందిస్తున్న నిర్వాహకులు

బచ్చన్నపేట(నర్మెట), ఫిబ్రవరి 8 : నర్మెట మండల కేంద్రంలో ఈ నెల 11, 12, 13 తేదీల్లో కాశీ విశ్వనాథుడి ఆలయ ప్రతిష్ఠాపన వేడుకలు జరుగనున్నాయి. ఉత్సవాలకు ఆహ్వానిస్తూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి శనివారం ఆలయ కమిటీ కార్యదర్శి జంగిటి ఆంజనేయులు ఆహ్వాన పత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే వేడుకలకు హాజరవుతానని ఎమ్మెల్యే పల్లా తెలిపారని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి, స్థానికులు చింతకింది సురేశ్, నక్కల రవి, కల్లూరి గణేశ్, ప్రజ్ఞాపురం శ్రీధర్, గడపురం శశిరథ్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

దేవరుప్పుల, ఫిబ్రవరి 8: మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు బింగి శ్రీనివాస్ తల్లి శాంతమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, ఏల సుందర్, చింత రవి, కొత్త జలేందర్‌రెడ్డి, ఎడమ నర్సింహారెడ్డి, ఇంటి సంజీవరెడ్డి, ఇంటి మల్లారెడ్డి, కుతాటి నర్సింహులు, ఎడమ భాస్కర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు మేడ విద్యాసాగర్, చంద్రమౌళి, కాడబోయిన ఐలయ్య, ఎడమ సంతోష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటర్ ప్రాక్టికల్స్

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 8 : జిల్లాలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదివే జనరల్, ఒకేషనల్ విభాగం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు శనివారం సజావుగా కొనసాగినట్లు డీఐఈవో జితేందర్‌రెడ్డి తెలిపారు. 6వ రోజు జిల్లాలోని పలు పరీక్ష కేంద్రాల్లో ఉదయం జరిగిన ప్రాక్టికల్స్‌కు జనరల్ అండ్ ఒకేషనల్ విభాగం విద్యార్థులు మొత్తం 336 మందికిగాను 310 మంది హాజరుకాగా, 26 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం జరిగిన ప్రాక్టికల్స్‌కు జనరల్ అండ్ ఒకేషనల్ విభాగం విద్యార్థులు మొత్తం 289 మందికిగాను 276 మంది హాజరుకాగా, 13 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు తెలిపారు.

ఎస్సీ హాస్టల్‌ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 8 : జిల్లా కేంద్రంలోని ధర్మకంచ ఎస్సీ హాస్టల్‌ను శనివారం రాత్రి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ తనిఖీ చేశారు. హాస్టల్‌లోని కిచెన్, స్టోర్ రూమ్, టాయిలెట్స్‌ను పరిశీలించారు. అనంతరం స్టడీ అవర్‌లో చదువుకుంటున్న విద్యార్థులను కలిసి ఏవైనా సమస్యలున్నాయా అని ఆరా తీశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్ర ఆహారం అందించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీడీడీ విక్రమ్ పాల్గొన్నారు.

జనగామలో ప్రైవేట్ ఉపాధ్యాయుడికి దేహశుద్ధి

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 8 : జిల్లా కేంద్రంలోని వైష్ణవి హైస్కూల్ (ప్రైవేట్)లో పనిచేసే ఓ ఉపాధ్యాయుడిని శనివారం పాఠశాలకు చెందిన విద్యార్థినులు, తల్లిదండ్రులు దేహశుద్ధి చేశారు. తరగతి గదిలో విద్యార్థినులతో సదరు ఉపాధ్యాయుడు కొంత కాలంగా అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడనే కారణంతో దేహశుద్ధి చేసినట్లు పలువురు తెలిపారు. దీంతో ఎంఈవో రాజేందర్ పాఠశాలకు చేరుకొని విద్యార్థినుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, పలు విద్యార్థి సంఘాల నాయకుల సమక్షంలో విచారణ జరిపినట్లు పేర్కొన్నారు. పాఠశాలలో గొడవ జరుగుతుందన్న సమాచారం అందుకున్న పోలీసులు ఉపాధ్యాయుడిని అదుపులోకి తీసుకొని పీఎస్‌కు తరలించారు. ఈ సంఘటనపై విద్యార్థినుల తల్లిదండ్రుల నుంచి రాతపూర్వకంగా ఎలాంటి ఫిర్యాదు అందకపోవడంతో కేసు నమోదు చేయలేదని సీఐ దామోదర్‌రెడ్డి తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

లింగాలఘణపురం, ఫిబ్రవరి 8: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని కుందారంలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం . మండలంలోని అప్పిరెడ్డిపల్లికి చెందిన బచ్చుపల్లి కోటయ్య ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తుంటాడు. శనివారం కుందారం నుంచి స్వగ్రామమైన అప్పిరెడ్డిపల్లెకు కాలినడకన వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

మృతి చెందిన గేదె వద్ద విలపిస్తున్న రైతు రవి

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 8 : మండలంలోని బోయినిగూడేంలో రైతు బోయిని రవికి చెందిన గేదె కరెంట్ షాక్‌తో మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగానే శుక్రవా రం రాత్రి రవి తన వ్యవసాయ బావి వద్ద గేదెను కట్టేశారు. ఈ నేపథ్యంలో తాడు తెంపుకున్న గేదె విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వైపు వెళ్లగా కరెంట్ షాక్ వచ్చి మృతి చెందింది. దీంతో సుమారు రూ.80 వేలు నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపాడు. ఆర్థిక సాయం అందించాలని బాధితుడు కోరారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT JANGAON
I.A.No. 800 of 2024
in
O.S.No. 103 of 2024
Between:
Kalakuntla Nagaraju & Others ...Plaintiffs
AND
To whom so ever it may concern & Others ...Defendants
NOTICE
Please take notice that the named plaintiff above case plaintiff filed under section 26 read with order 7 rule of CPC against that above suit is posted on 10-2-2025 appearance there for here by informed to appear before the Hon'ble Principal Junior Civil Judge at Jangaon on 10-02-2025 at 10-30 am without fail either in person or through an advocate as other wise matter will be decided your absence.
(By the order of the Hon'ble court)
Sd- KALAKUNTLA SRINIVAS
B.A., LL.B
Advocate - Jangaon Dist.
Cell : 9440102949

IN THE COURT OF THE PRINICIPAL JUNIOR CIVIL JUDGE AT JANGOAN
O.S.No.617 OF 2021
Between:
CANARA BANK NELUTLA BRANCH REP BY IT MANANGER ...Plaintiffs
AND
KUNUSOTHU JOGYA ...Defendants
NOTICE
To, KUNUSOTHU JOGYA W/O LAKYA R/o. H.No. 9-232,BODA THANDA, KODAKANDLA, JANGAON .
Please take notice that the plaintiff have filed the above suit for recovery of money. The above case is posted on 20-02-2025 for your appearance. Therefore if any other persons are hereby directed to appear before the Hon'ble court on 20-02-2025 at 10.30 A.M. through person or by through Advocate, falling which the matter will be decided in your absence.
// BY ORDER OF THE COURT //
Sd- MK. AMBEDKAR, G. SWATHI Advocates,
H.No.5-4-106, Kothur, Hanamakonda.

IN THE COURT OF THE PRINICIPAL JUNIOR CIVIL JUDGE AT JANGOON
O.S.No.635 OF 2021
Between:
CANARA BANK NELUTLA BRANCH REP BY IT MANANGER ...Plaintiffs
AND
Madavath Kota ...Defendants
NOTICE
To, Madavath Kota, S/o. Chandru, Age about 35 Yrs, R/o.H.No.1-36, Naligani kunta thanda, Vavilala, Palakurthy Jangaon.
Please take notice that the plaintiff have filed the above suit for recovery of money. The above case is posted on 20-02-2025 for your appearance. Therefore if any other persons are hereby directed to appear before the Hon'ble court on 20-02-2025 at 10.30 A.M. through person or by through Advocate, falling which the matter will be decided in your absence.
// BY ORDER OF THE COURT //
Sd- MK. AMBEDKAR, G. SWATHI Advocates,
H.No.5-4-106, Kothur, Hanamakonda.

IN THE COURT OF THE PRINICIPAL JUNIOR CIVIL JUDGE AT JANGOON
O.S.No.597 OF 2021
Between:
CANARA BANK NELUTLA BRANCH REP BY IT MANANGER ...Plaintiffs
AND
MOUNIKA DHARAVATH ...Defendants
NOTICE
To, Dharavath Mounika, W/o. Lachiram, Age about 35 Yrs, R/o. H.No. 7-113, Mondrai, Laxmakkapalle, Jangaon.
Please take notice that the plaintiff have filed the above suit for recovery of money. The above case is posted on 20-02-2025 for your appearance. Therefore if any other persons are hereby directed to appear before the Hon'ble court on 20-02-2025 at 10.30 A.M. through person or by through Advocate, falling which the matter will be decided in your absence.
// BY ORDER OF THE COURT //
Sd- MK. AMBEDKAR, G. SWATHI Advocates,
H.No.5-4-106, Kothur, Hanamakonda.

ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తేసే వరకూ ఆమరణ దీక్ష

జీసీసీ మాజీ చైర్మన్ ధరావత్ మోహన్‌గాంధీనాయక్

గిర్నితండాలో ఆమరణ దీక్ష చేస్తున్న గాంధీనాయక్

కొడకండ్ల, ఫిబ్రవరి 8 : ముగ్గురు పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులనే నిబంధనను ఎత్తేసే వరకూ ఆమరణ దీక్ష కొనసాగిస్తానని జీసీసీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు ధరావత్ మోహన్ గాంధీనాయక్ అన్నారు. శనివారం మండలంలోని గిర్నితండా ఎక్స్ రోడ్డు వద్ద ఆమరణ దీక్ష ప్రారంభించారు. గాంధీనాయక్ మాట్లాడుతూ 1995లో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముగ్గురు పిల్లలు ఉన్న వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. దీంతో తనలాంటి ఎంతో మంది ఆశావహులు పోటీ చేయలేకపోయారని వివరించారు. పాత నిబంధన కొనసాగిస్తే తెలుగు రాష్ట్రాల్లో జనాభా తగ్గే అవకాశముందని గ్రహించిన ప్రస్తుత ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముగ్గురు పిల్లల నిబంధనను ఎత్తేశారని గాంధీనాయక్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ నిబంధనను రద్దు చేయాలని కోరారు. అప్పటి వరకు తాను పార్టీలకు అతీతంగా ఆమరణ దీక్ష కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పరకాల నియోజకవర్గ నాయకులు, మాజీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఓడీసీఎంఎస్ అధ్యక్షుడు గోల్కొండ సదానందం, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్ రావు, యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు కవిడి మహేందర్, మాజీ వైస్ ఎంపీపీ దీకొండ రమేశ్, మాజీ సర్పంచ్ ధరావత్ మహేశ్‌నాయక్, సురేశ్‌నాయక్, డీ రాజ్‌కుమార్, నెమరుగొమ్ముల సోమేశ్వర్ రావు, ఎడెల్లి భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఏర్పాట్లపై కదిలిన యంత్రాంగం

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

ఏర్పాట్లు పరిశీలిస్తున్న సీఐ గట్ల మహేందర్‌రెడ్డి

పాలకుర్తి, ఫిబ్రవరి 8: మహాశివరాత్రి జాతర సమీపించినా అధికారులు భక్తుల కోసం ఏర్పాట్లు చేయడంలేదనే విషయమై 'పాలక మండలి లేదు.. అధికారులు పట్టించుకో రు..' శీర్షికన నమస్తేతెలంగాణలో శనివారం వెలువడిన కథనానికి అధికారులు స్పందించారు. ఈ నేపథ్యంలో స్థానిక సోమేశ్వరల క్షీరసర్సింహాస్వామి ఆలయ ఆవరణలో జాతర ఏర్పాట్లపై సీఐ మహేందర్‌రెడ్డి ఎస్సైలు దూలం వవన్‌కుమార్, రాజుతో కలిసి పర్యవేక్షించారు. ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్యతో సమీక్షించారు. ఇదిలా ఉండగా జాతర ఏర్పాట్లపై సోమవారం సమీక్ష సమావేశం నిర్వహిస్తారని సమాచారం.

రైతుల సమస్యలను పట్టించుకోని పాలకుర్తి ఎమ్మెల్యే

పాలకుర్తి, ఫిబ్రవరి 8: పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి నియోజకవర్గంలోని రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని శాతాపురంలో రైతులు సొంత ఖర్చులతో దేవాదుల కాల్వలో పూడిక తీయిస్తే ఎమ్మెల్యే ఫొటోలకు ఫోజులిస్తున్నారే తప్ప సాగునీరు విడుదల చేయించడంలో విఫలయ్యారని తెలిపారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి మండలంలోని ఆయా గ్రామాల చెరువులకు గోదావరి జలాలను తరలించేలా కృషి చేయాలని ఆయన కోరారు. లేకుంటే రైతులతో ఆందోళన చేపడుతామన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి

గోపరాజుపల్లిలో మాట్లాడుతున్న పోకల జమున

జనగామ రూరల్, ఫిబ్రవరి 8 : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని జనగామ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పోకల జమున అన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండలంలోని గోపరాజుపల్లి, పెద్దంరాంచర్ల, ఓబులక్కేశ్వాపూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశాలను క్లస్టర్ ఇన్‌చార్జిలు నిర్వహించారు. జమున మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. దీనిని ప్రజలకు వివరించి బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమాల్లో క్లస్టర్ ఇన్‌చార్జిలు, మాజీ కౌన్సిలర్లు, బాల్దె కమలమ్మ, ధర్మపురి శ్రీనివాస్, మహ్మద్ యాకూబ్ పాషా, నాయకులు పానుగంటి ప్రవీణ్, మాజీద్, సత్యనారాయణ, రాజు, శ్రావణ్, జయప్రకాశ్‌రెడ్డి, కొమ్ము రాజు, పరశురాములు, అరుణ్, నరేశ్, సిద్ధులు, ఆశీర్వాదం, రాములు, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే కడియం ఆర్థిక సాయం

దగ్ధమైన ఇళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 8 : మండలంలోని ఇప్పగూడెంలో ఇటీవల వంట గ్యాస్ సిలిండర్ పేలి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఇళ్లు దగ్ధమైన నేపథ్యంలో బాధిత కుటుంబాలను శనివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. అగ్ని ప్రమాదంలో తోడెంగుల మల్లయ్య, తోడెంగుల కృష్ణ మూర్తి, ఐలయ్య ఇండ్లు దగ్ధం కావడం బాధాకరమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి ఆదుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి, నాయకులు మంద రాజు, మందపురం ఎల్లగౌడ్, పల్లె రవి, గొడుగు రాజు, జూలుకుంట్ల రాజ శేఖర్‌రెడ్డి, పిల్లి శ్రీను, కోడెపాక యాక య్య, గట్ల మల్లారెడ్డి, గండి విజయలక్ష్మి, సట్ల రాజు, వంగపండ్ల సోమయ్య పాల్గొన్నారు.

బాధితుడికి మాజీ ఎమ్మెల్యే రాజయ్య పరామర్శ

రఘునాథపల్లి ఫిబ్రవరి 8 : మండలంలోని గోవర్ధనగిరికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దుస్సా రవీందర్ కాలంగా ఆనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య శనివారం గ్రామానికి చేరుకొని రవీందర్‌ను పరామర్శించారు. తనవంతుగా ఆర్థిక సాయం అందించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్, గ్రామ అధ్యక్షులు సదానందం, నాయకులు ముక్క పరశురాములు, ముప్పిడి యాదగిరి, దుస్సా యాదగిరి, ఓడల స్వామి, ముసిపట్ల ఐలయ్య, చిలువేరు వెంకన్న, కిష్టయ్య, శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

విజ్ఞానానికి నిలయాలు ప్రభుత్వ పాఠశాలలు : డీఈవో

పాలకుర్తి, ఫిబ్రవరి 8: ప్రభుత్వ పాఠశాలలు విద్యతో పాటు వినోదం ఆట పాటలందించే సృజనాత్మకతకు నిలయాలని జిల్లా విద్యాశాఖాధికారి రమేశ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో ప్రజ్ఞోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మట్టిలోని మాణిక్యాలన్నారు. చదువుతో పాటు ఆట పాటల్లో రాణిస్తారన్నారు. ఎఫ్ఎల్ఎన్‌తో పాటు కృత్యమేళాలు, ప్రజ్ఞోత్సవ కార్యక్రమాల ద్వారా వృత్తి పరమైన బోధన విద్యార్థులకు అలవడుతుందన్నారు. పాటలు, క్విజ్, గ్రూప్ డ్యాన్స్‌లు, రీడింగ్, డ్రాయింగ్, స్టోరీ టెల్లింగ్, మ్యాథమెటిక్స్ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఆయా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖాధికారి రమేశ్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి ఆశోక్, శైలజ, శోభారాణి, సంధ్యారాణి, శేషగిరి రావు, సూర్యప్రకాశ్, రమేశ్, వెంకటేశ్వర్లు, వెంకట నర్సయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో స్వయంపాలన

మాధాపురం పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

దేవరుప్పుల, ఫిబ్రవరి 8: మండలంలోని మాధాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు వీరగోని రమేశ్ బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు గౌరిశెట్టి మాధవి, వంగ శివలింగం, పసునూరి సోమరాజ్, రాయబారపు అశోక్, సలాది సత్తయ్య, భైరి అశోక్, వెంగళదాస్ కవిత పాల్గొన్నారు

కూనూర